# అర్హత ఉన్నా ..అందని ఆసరా ..!

**-క్షేత్ర స్థాయి విచారణలో అధికారుల నిర్లక్ష్యం**
**-నిత్యం పదుల సంఖ్యలో కలెక్టరేట్‌కు దరఖాస్తుదారులు**
**-పరిశీలన వేగవంతం చేయాలంటూ గగ్గోలు**




కలెక్టరేట్‌కు క్యూ కడుతున్న దరఖాస్తు దారులు ...

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆసరా పథకం అర్హులందరికీ అందడం లేదు. ఫలితంగా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అసరా పథకం అభాసుపాలవుతుంది.అన్నిఅర్హతలున్నా ఫింఛన్లు రాకపోవడంతో నెలల తరబడి కార్యాలయా చుట్టూ తిరుగుతున్నా అధికారులు మాత్రం కనికరించడంలేదు. అర్హులకు దక్కాల్సిన ఫింఛన్లు అనర్హులకు సైతం దక్కుతున్నాయనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి.లబ్దిదారులకు ఫించన్ అదించే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిన అధికారుల నిర్లక్ష్యంతో ఆసరా పథకం లక్ష్యం నెరవేరడం లేదు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌రేట్‌కు నిత్యం పదులసంఖ్యలో దరఖాస్తులతో వస్తున్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 57ఏండ్లకు పైబడిన వారికి పెన్షన్లు పెంచుతామని మేనిఫెస్టోలో పేర్కొంది. అయితే అధికారంలోకి ఏడాది దాటినా ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు కాలేదు.ప్రాథమిక దశలో ఓటర్ల జాబితాలోంచి ఆర్హులైన వారి జాబితాలను తయారు చేయాలని ప్రారంభంలో హడావిడీ చేసి ఆతర్వాత ఈవిషయాన్ని వదిలేసింది. కొన్నిరోజుల క్రితం నగరంలో జిహెచ్ఎంసీ అధ్వర్యంలో ఓటర్ జాబితాను ప్రామానికం చేసుకుని 57-64ఏండ్ల మధ్య ఉన్నవారి జాబితాను తయారు చేశారు. హైదరాబాద్ జిల్లాలో సుమారు 1.20లక్షలమ oది వరకు ఉన్నట్లు అర్హులు ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు. జిల్లాలో వ్యాప్తంగా ప్రస్తుతం 1,97,975మంది ఆసరా ఫెంన్షన్లు వివిధ రకాలుగా పొదుతున్నారు. వాటిలో వృద్దాప్య పెన్షన్లు 58,414, మంది పొందుతుండగా, దివ్యాంగులు26,693, వితంతు పెన్షన్లు 96,130 మంది, చేనేత కార్మికులు 7మంది గీతకార్మికులు 02, ఒంటరి మహిళలు 8,276, బిడీవర్కర్స్ 50 మంది, ఫిలారియా పెషేంట్స్33మంది ఇంకా హెచ్ఐవి పేషేంట్స్ ఆసరా ఫెన్షన్లు పొందుతున్నారు.అయితే కొత్త ఫెన్షన్ కోసం ఓటరు జాబితాలో వయస్సును బట్టి అధికారులు పలవురిని గుర్తించినా వారిలో ఒకేఇంట్లో ఇద్దరు అర్హులు ఉండటంతోపాటు వారి కుంటుంబాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నవారు ఉన్నారు.

ప్రభుత్వం 57ఏళ్లకు పైబడిన వారికి ఫెన్షన్ ఇస్తాననడంతో ఇప్పటివరకు దరఖాస్తు చేసిన పలువురు కలెక్టరేట్ కార్యాలయం చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. దరఖాస్తు చేసినా ఇంకా ఎలాంటి వెరిఫికేషన్ జరగలేదని మాకు పెన్షన్ ఎప్పుడొస్తుందో అధికారులు చెప్పాలని అంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తమకు ఆసరా ఫెన్షన్‌ను అందేవిధంగా చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.




# మెట్టుగూడ చింతబావి బస్తీలో డ్రైనేజీ నీటి సరఫరా

**-పురాతన డ్రైనేజీ పైపులైన్లు మార్చని అధికారులు**
**-తరుచూ కలుషిత నీరు సరఫరా అయినా పట్టించుకోని జలమండలి అధికారులు**
**-అధికారులపై మండిపడ్డ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్**

**మెట్టుగూడ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:**
మెట్టుగూడ డివిజన్‌లో పురాతన పైపులైన్ల కారణంగా తరుచు మంచినీటిలో డ్రైనేజీ నీరు కలుస్తూ నీరు సరఫరా అవుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని స్థానిక బస్తీవాసులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా నల్లాలో వస్తున్న కలుషిత నీరు తాగి సుమారు 300లకు పైగా అస్వస్థతకు గురికావడం పట్ల సర్వత్రా విమర్శలను అధికారులు, ప్రజాప్రతినిధులు ఎదుర్కోంటున్నారు. స్వచ్ఛమైన నీటిని ఇవ్వకుండా కలుషిత నీటిని సరఫరా చేయడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు సరఫరా అవుతున్న నీటిలో దుర్వాసన వస్తుందని వారం రోజులుగా స్థానికులు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డివిజన్‌లోనా పలు చోట్ల కలుషిత నీరు సరఫరా అవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పైపులైన్లను మార్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. డ్రైనేజీ లైన్‌లో నుంచి మంచినీటి పైపులు ఏలా వేస్తారని ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు.




ట్యాంకర్ల ద్వార నీటిని సరఫరా చేస్తున్నన్న జలమండలి అధికారులు

**అధికారులపై మండిపడ్డ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్**
కలుషిత నీరు తాగి బస్తీవాసులు అస్వస్థతకు గురైన సంఘటనపై డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ జలమండలి అధికారులపై మండిపడ్డారు. వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా ట్యాంకర్ల ద్వార నీటిని సరఫరా చేయాలని సూచించారు. కలుషిత నీటి సరఫరా కారణాలను గుర్తించాలని రూ. 30లక్షలతో సెవరేజ్ లైన్లను పునర్మించాలని అధికారులను ఆదేశించారు.

# ఇంటర్ అడ్మిషన్ల దందా..!

**-రూ.లక్షల్లో ఫీజులు..ఇష్టారాజ్యంగా నిర్ణయాలు**
**-తల్లిదండ్రుల ఆశలను సొమ్ము చేసుకుంటున్న యాజమాన్యాలు**
**-ఒక్కో విద్యార్థికి ఏడాదికి రూ.2లక్షల వరకు వసూళ్లు**
**-డిజిటల్, ఇంటర్నేషనల్ విద్య పేరిట ప్రలోభాలు**
**-ముందస్తుగా చేరిస్తే ఫీజుల్లో రాయితీలు**
**-ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాలు బేఖాతరు**

**హైదరాబాద్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**
జనగాం జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో ఓ ప్రైవేటు స్కూల్‌లో శ్రీనివాస్ పదో తరగతి పరీక్షలు పూర్తిచేశాడు. ఇంటర్మీడియట్‌లో చేర్చేందుకు విద్యార్థి తల్లిదండ్రులు మాదాపూర్‌లోని ఓ కార్పొరేట్ కాలేజీని (రెసిడెన్షియల్) సంప్రదించారు. ఏడాదికి రూ.2.20లక్షల పీజు అని చెప్పడంతో నోరెళ్లబెట్టాడు. చేసేధేంలేక సమీపంలోని మరో కార్పొరేటర్ యాజమాన్యానికి చెందిన కాలేజీలో సంప్రదించారు. అక్కడ ఏడాదికి ఫస్ట్‌ఇయర్‌కు రూ.2.40లక్షలు, సెకండియర్‌కు రూ.2.60లక్షలు..ఈ పీజుకు ఓకే అంటే సీటు ఇస్తామని చెప్పడంతో అవాక్కయ్యారు...ఇది నగరంలో కార్పొరేట్, ప్రముఖ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో అడ్డగోలుగా వసూలు చేస్తున్న ఫీజుల బాగోతం. లక్షల కొద్దీ ఫీజులు కట్టడం కోసం సతమతం అవుతున్న తల్లిదండ్రుల ఆందోళన..

పదో తరగతి పరీక్ష ఫలితాలు రాకముందే..కార్పొరేట్ కాలేజీల్లో సీట్లు అయిపోతున్నాయంటూ తల్లిదండ్రులను ఆందోళనలోకి నెట్టేసి అధిక ఫీజులను దండుకుంటున్నాయి. ఫలానా కాలేజీలోని, ఫలానా బ్రాంచీలో ఇంటర్మీడియట్ చదివిస్తే జెఇఇలో, ఎంసెట్‌లో మంచి ర్యాంకులు వస్తాయని..తద్వారా బిటెక్ సీటు మంచి కాలేజీలో వస్తుందన్న ఆశతో తల్లిదండ్రులు తమ పిల్లలను కార్పొరేట్, ప్రముఖ ప్రైవేటు కాలేజీల్లో చేర్పించుకు ఆసక్తి చూపుతున్నారు.

ఇంటర్ బోర్డు నిర్ణీత ఫీజుల విధానాన్ని పట్టించుకోవడం లేదు. దీంతో ప్రైవేటు యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నాయి.కార్పొరేట్ కాలేజీలు హాస్టల్ వసతి కలుపుకొని రూ.1.60లక్షల నుంచి రూ.2.60లక్షల వరకు తీసుకుంటున్నాయి. నోటికీ వచ్చిందే ఫీజు అన్నట్లుగా అడ్డగోలుగా నిర్ణయించి రూ.10వేలు అడ్వాన్స్‌గా తీసుకొని రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నాయి. ఆయా కాలేజీల్లో చదివిస్తే తమ పిల్లలకు మంచి చదువు వస్తుందని, మంచి ర్యాంకు వస్తుందన్న ఆశలతో తల్లిదండ్రులు అపుపలు చేసి మరీ అడిగినంత ఫీజు చెల్లిస్తున్నారు.

మరోవైపు నగరానికి చెందిన కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు టెన్త్ పరీక్ష ఫలితాలు రాకముందే అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేయగా, మరికొన్ని ప్రైవేటు కాలేజీ అడ్మిషన్లు కోసం విద్యార్థుల వివరాలు సేకరించి వారి తల్లిదండ్రులకు ఫోన్లుచేసి బంగారు భవిష్యత్తు అందిస్తామంటూ ప్రలోభాలకు గురి చేస్తున్నాయి. ఒక్కసారి కాలేజీని సందర్శించంటూ పదే పదే ఫోన్లు చేయించడం మామూలుగా మారింది.ఎంసెట్, జెఇఇ, నీట్ విద్యార్థుల కోసం కళాశాలలు ఏజెంట్లను కూడా నియమించుకుని వారి ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులను ఫోన్ల లో సంప్రదించడం, కలవడం, అడ్మిషన్లు బుక్ చేసుకోవడం లాంటి కార్య కలాపాలు ప్రారంభించాయి. తమ విద్యాసంస్థలో ముందుగా చేరితే ఫీజులో రాయితీ ఇస్తామంటూ ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. అయితే పదవ తరగతి పరీక్షా పలితాలు రాకముందే ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కోసం వరుసగా వస్తున్న ఫోన్లు, ఎస్ఎంఎస్‌లతో తల్లిదండ్రులు విస్తుపోతున్నారు. వచ్చే విద్యాసంవత్సరం ఆడ్మిషన్లు తీసుకోవాలంటూ తల్లిదండ్రులకు అడ్మిషన్లను చేసుకునే పనిలో నిమగ్నమయ్యాయి. అయితే ప్రతి ఏటా నగరంలో వేల సంఖ్యలో విద్యార్థులు కార్పొరేట్ విద్యాసంస్థలో చదువుకుంటుండగా.. మళ్లీ తల్లిదండ్రులు తమ పిల్లలను కార్పొరేట్ కళాశాలల్లో చేర్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. అడ్మిషన్ల కోసం ప్రతిభ పరీక్షలు ప్రత్యేక స్కాలర్ షిప్‌తో ఫీజులో రాయితీ ప్రకటిస్తున్నాయి. ఒక్కసారి కాలేజీని సందర్శించండంటూ పదే పదే టెలికాలర్స్ ద్వారా ఫోన్లు చేయించడం మామూలుగా మారింది. 2023-24 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు నోటికేషన్ విడుదల కాకుండానే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించవద్దని ఇటీవల ఇంటర్మీడిఎట్ బోర్డు హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లో ప్రతిభకనబర్చాలి : మంత్రి తలసాని



మారేడ్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, మోండా కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

**కంటోన్మెంట్,ఏప్రిల్ 27 ప్రభాతవార్త:**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాలో్ల ప్రతిభకనబర్చి జాతీయ, అంతర్జాతీయ క్రీడా రంగాల్లో పాల్గొనాలని రాష్ట్ర పశుసంవర్ధక,సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం మారేడ్‌పల్లి మునిస్పల్ ప్లే గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిలతో కలిసిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాలో్ల విలువైన సమయాన్ని వృధా చేయకుండా జిహెచ్ఎంసి తలపెట్టిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు ముకుందరెడ్డి, వేణుగోపాల్, జిహెచ్ఎంసి అధికారులు మల్లేశ్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, సుబ్రమణ్య స్వామి దేవాలయం చైర్మన్ సంతోష్ యాదవ్, గణేష్ దేవాలయం చైర్మన్ జయరాజ్, బిఆర్ఎస్ నేతలు నాగులు, బిజెపి నేతలు కొంతం నరేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో విద్యార్థులు మంత్రి తలసాని ముందు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు.

## తెలుగు విశ్వవిద్యాలయంలో ఎన్టీ రామారావు శతజయంతి ఉత్సవాలు



జానపద వస్తుప్రదర్శనశాలలను నిశితంగా తిలకిస్తున్న కిషన్‌రావు, రమేష్, రామమూర్తి తదితరులు

**రవీంద్రభారతి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**
నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పిన ఆనాటి సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డా. నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు నిన్నటి నుండి శనివారం వరకు వైభవోపేతంగా జరుగుతున్న విషయం మా పాఠకులకు విదితమే. డా. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు రెండవరోజు కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఉదయం ఓయు తెలుగుశాఖ అసోసియేట్ ప్రొఫెసర్ డా. సాగి కమలాకరశర్మ అధ్యక్షతన 'జ్యోతిష్యం, శాస్త్రీయాంశాలు- సమాలోచన' అనే అంశంపై విశ్వవిద్యాలయంలోని సమావేశ మందిరంలో సదస్సు జరిగింది. ఈ సదస్సులో జ్యోతిష్యశాస్త్రం-విశిష్టత అనే అంశంపై హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు; జ్యోతిష్యశాస్త్రం- పరిశోధన అనే అంశంపై డా. సాగి కమలాకరశర్మ; జ్యోతిష్యశాస్త్రం-సత్యతత్వ నిరూపణ హేతువులు అంశంపై ప్రముఖ జ్యోతిష్య పండితుడు డా. చిరావూరి శివరామకృష్ణ, జ్యోతిష్యం-వైద్యశాస్త్ర అంశాలపై జ్యోతిష పరిశోధకురాలు డా. ఎం. సంధ్యాలక్ష్మి; జ్యోతిష్యశాస్త్రం-ముహూర్తం ప్రాధాన్యత అంశంపై డా. ఎ.ఎస్. ఫణీంద్రలు ప్రసంగించగా విశ్వవిద్యాలయ జ్యోతిషశాఖ ఫ్యాకల్టీ నూనె వెంకటయ్య సమన్వకర్తగా వ్యవహరించారు.విశ్వవిద్యాలయంలోని డా. ఎన్టీఆర్ కళా ప్రాంగణంలో విశ్వవిద్యాలయ రంగస్థల కళలశాఖ, జానపద కళలశాఖ, శాస్త్రీయ సంగీత విద్యార్థులకు పలు అంశాలలో పోటీలు నిర్వహించారు. పోటీల న్యాయనిర్ణేతలుగా ఆకాశవాణి, దూరదర్శన్‌ల నిష్ణాతులు వ్యవహరించారు. ఈ సందర్భంగా జానపద కళల శాఖాధిపతి డా. లింగయ్య ఆధ్వర్యంలో వస్తుప్రదర్శనశాలలను ఏర్పాటు చేశారు. వీటిని విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు, రిజిస్ట్రార్ భట్టురమేష్, రింగు రామమూర్తిలతోపాటు ఔత్సాహిక విద్యార్థులు, ప్రేక్షకులను ఎంతగానో ఆకర్షించింది.

**అణగారినవర్గాల సేవలకు గుర్తింపుగా గణేష్‌కు దళిత రత్న పురస్కారం**
**చిక్కడపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** భారతరత్న బిఆర్.అంబేడ్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రముఖ సంఘసేవకులు, గాంధీనగర్‌కు చెందిన ఈద గణేష్‌కు ఉత్సవ కమిటీ ద్వారా 'దళితరత్న' పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందని బిఆర్ఎస్ నేత ఎంఎన్.శ్రీనివాస్‌రావు అన్నారు. దళిత రత్న పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా గురువారం గాంధీనగర్‌లో ఉత్సవాల కమిటీ వర్కింగ్ చైర్మన్ జంగ శ్రీనివాస్‌తో కలిసి సత్కరించారు. కార్యక్రమంలో ఈద సాయి, ముప్పిడి నర్సింగరావు, బి.శివ, చిన్న, ఎస్.రాజు, ఈ.శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలకు ఈద గణేష్ చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందుకోవడం విశేషమన్నారు.

# ట్రాఫిక్ సిబ్బంది భద్రత, సంక్షేమం ముఖ్యం

**-రాచకొండ పోలిస్ కమిషనర్ డి.ఎస్ చౌహాన్**

**నేరెడ్‌మెట్ ఎప్రిల్27 ప్రభాతవార్త:**
రాచకొండ పోలిస్ కమీషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ట్రాఫిక్ సిబ్బంది భద్రత, సంక్షేమానికి పెద్దపీట వేస్తామని రాచకొండ పోలిస్ కమీషనర్ డి.ఎస్ చౌహాన్ పేర్కొన్నారు. గురువారం రాచకొండ పోలిస్ కమీషనరేట్ కార్యాలయంలో ట్రాఫిక్, రోడ్డు భ్రదత విభాగం అధికారులతో రహదారి భ్రదత విషయాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ట్రాఫిక్ సిబ్బందికి ఏసి హెల్మెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ట్రాఫిక్ సిబ్బందికి మౌలిక సేవలు, అధునాతన పరికరాలను అందిస్తున్నట్లు తెలిపారు. రూ. 3.2కోట్ల విలువైన స్పీడ్ లేజర్ గన్లు, డిజిటల్ కెమెరాలు, ట్రాఫిక్ సేఫ్టీ పరికరాలు, బారికేడ్లు, కోన్‌లు, బోల్డార్స్, సాంకేతిక పరికరాలు, కిట్‌బ్యాగులు, సేఫ్టీ హెల్మెట్లు, మాస్కులు, రేడియం జాకెట్లు, సన్‌గ్లాసెస్, వాటర్ బాటిళ్ళు, జంగిల్ షూస్, రెయిన్‌కోట్స్ వంటి వాటిని సిబ్బందికి అందించడం జరిగిందన్నారు. అంతేకాకుండా వేసవి తాపాన్ని తట్టుకునేందుకు ట్రాఫిక్ సిబ్బందికి ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా రోడ్డుపై నెంబర్‌ప్లేట్లు లేకుండా, నకిలీ నెంబర్ ప్లేట్లను ఉపయోగించి రోడ్డుపై తిరిగేవారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. వాటి కోసం ప్రత్యేక తనిఖీలు సైతం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమీషనర్ వి. సత్యనారాయణ, డీసిపి రాచకొండ డి. శ్రీనివాస్, ఏసిపి ఎల్బీనగర్ ట్రాపిక్ డివిజన్ హరిక్రిష్ణ, ఏసిపి మల్కాజిగిరి శ్రీనివాసరావు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.




ట్రాఫిక్ సిబ్బందికి ఏసి హెల్మెట్‌ను అందిస్తున్న రాచకొండ పోలిస్ కమిషనర్ డి.ఎస్ చౌహాన్..

## సగర ఫెడరేషన్‌కు రూ.500కోట్ల బడ్జెట్ కేటాయించాలి

**-బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య**



భగీరథుడి చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న ఆర్.కృష్ణయ్య,గుజ్జకృష్ణ, భూపేష్‌సాగర్ తదితరులు

**హైదరాబాద్, ఏప్రిల్ 27,ప్రభాతవార్త:**
భగీరథ వంశీయులైన సగర (ఉప్పర)లను విద్య,ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కల్పించాలని అలాగే సగర ఫెడరేషన్‌కు 500కోట్ల బడ్జెట్ కేటాయించాలబిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సగర హక్కుల పోరాట సమితి అధ్యక్షులు నీరడి భూపేష్‌సాగర్ ,బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణల ఆధ్వర్యంలో విద్యానగర్‌లోని బిసిభవన్‌లో భగీరథ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ విద్యా,ఉద్యోగ,ఆర్థిక, సామాజికంగా రాజకీయంగా వెనకబడిన సగరులను అన్ని రంగాల్లో ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సగర ఫెడరేషన్‌కు బడ్జెట్ కేటాయించడంతోపాటు నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని కోరారు. అలాగే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వారి జనాభా దామాషా ప్రకారం 2 పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు కేటాయించాలన్నారు. నీరడి భూపేస్‌సాగర్ మాట్లాడుతూ బిసి-డి నుంచి బిసి-ఏకు మార్చాలని గతంలో జస్టిస్ రోహిని కమిషన్‌కు వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు నందగోపాల్, సుధాకర్,వేముల రామకృష్ణ, రాజ్‌కుమార్, అంజి, సంతోష్ సాగర్, రాజేష్ దత్త, నర్సింహ్మాగౌడ్ , లక్ష్మీరేఖ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డవారిపై చర్యలు తీసుకోవాలి

**చిక్కడపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** రెస్ట్‌లర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రీజ్‌భూషణ్ శరణ్‌సింగ్ తదితరులు మహిళా రెజ్లర్లపై లైంగిక వేదింపులకు పాల్పడడం దారుణమని అన్నారు. గురువారం సిఐటియు, ఎఐకెఎస్, ఎఐడబ్ల్యుయు, ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంయుక్త ఆధ్వర్యంలో ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లో నిరసన కార్యక్రమం జరిగింది. పార్లమెంట్ సభ్యుడు అయిన శరత్‌సింగ్‌పై చర్యలు తీసుకోవాలని జాతీయ క్రీడాకారులంతా కోరినా కేంద్రం చర్యలు తీసుకోవడానికి నిరాకరించడం దారుణమని, ఇందుకు నిరసనగా ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ఆందోళన జరుగుతున్నాయని, ఆ ఆందోళనకు మద్దతుగానే నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి టి.సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంట్రాములు, ఐద్వా ప్రధాన కార్యదర్శి మల్లులక్ష్మి, డివైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి ఎ.వెంకటేశ్, ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయంగా పతకాలు సాధించి దేశానికి గౌరవాన్ని, ప్రతిష్టను తెచ్చిపెడుతున్న ఒలింపిక్ పతక విజేతలతో సహా మన అగ్రశ్రేణి క్రీడాకారులు న్యాయం చేయాలని ఆందోళన చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ సంఘటనలో నిందితులపై పోక్సో చట్టంతో పాటు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని, వేదింపుల ఆరోపణలపై న్యాయమైన విచారణ జరిపి అన్యాయం జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు.

## హైదరాబాద్‌నగరం స్వచ్ఛమైన ప్రేమకు మారుపేరు

**-విద్యార్థులు తమకు ఏది ఇష్టమో అదే చేయాలి**
**: సినీ దర్శకుడు శేఖర్ కమ్ముల**
**-ఒ.యూలో ఘనంగా ప్రారంభమైన సీఈసీ ఎడ్యుకేషనల్ డాక్యుమెంటరీ ఫిల్మ్ ఫెస్టివల్**

**తార్నాక, మార్చి 27 ప్రభాతవార్త:**
హైదరాబాద్ నగరం స్వచ్ఛమైన ప్రేమకు మారుపేరని ఇక్కడ ప్రేమకు ప్రతిరూపంగా ఎన్నో కట్టడాలు ఏర్పడ్డాయని సినీ దర్శకుడు శేఖర్ కమ్ముల పేర్కొన్నారు. సీఈసీ, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యూజీసీ ఆధ్వర్యంలో ఓ.యూ ఠాగూర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన జాతీయ ఎడ్యూకేషనల్ డాక్యుమెంటరీ ఫీల్మ్ ఫెస్టివల్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ఓ.యూ పూర్వ విద్యార్థి శేఖర్ కమ్ముల హాజరయ్యారు. ఈవేడుకతో ఓ.యూలో పండుగ వాతావరణం కనిపించింది. పెద్ద సంఖ్యలో విద్యార్థులు,అధ్యాపకులు, అధ్యాపకులు హాజరు కావడంతో ఠాగూర్ ఆడిటోరియం పరిసర ప్రాంతాలు కళకళలాడాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ శేఖర్ కమ్ముల మాట్లాడుతూ విద్యార్థులు తమకు ఏది ఇష్టమో అదే చేసి రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. యువత తాము నిర్దేశించుకున్న లక్ష్యసాధన దిశగా ఫోకస్ చేయాలని పిలుపునిచ్చారు. పీపీ నరసింహ్మారావు, అంతరిక్షంలో అడుగు పెట్టిన తొలి భారతీయుడు రాకేష్ శర్మ, అజారుద్దీన్, శ్యామ్ బెనెగల్ లాంటి ఎంతో మంది గొప్ప వ్యక్తులను అందించిన ఓ.యూలో సీఈసీ ఫీల్మ్ ఫెస్టివల్ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సీఈసీ డైరెక్టర్ ప్రొ.జగత్ భూషన్ నడ్డా మాట్లాడుతూ విధ్య నేర్చుకోవడం అనేది కేవలం తరగతి గదికి మాత్రమే పరిమితమైందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచంలో ఎక్కడున్నా డిజిటల్ మాధ్యమాల ద్వార చదువుకోవలసిన సమయం ఆసన్నమైందన్నారు. భోధనా పద్ధతులు, పాఠ్యాంశాలను మార్చుకోవాలని సూచించారు. ఓ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ మాట్లాడుతూ ఓ.యూలో విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాన్ని చేయడంతో డైరెక్టర్ నడ్డాకు కృతజ్ఞతలన్నారు. డిజిటల్ విద్య విషయాల నాణ్యతను పెంపొందించడానకి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. సంప్రదాయ విద్యావిధానంతో పాటు డిజిటల్ విద్యావిధానంలోనూ బోధనా పద్ధతులను అధ్యాపకులు మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈసీ అదనపు డైరెక్టర్ డా. సునిల్ మెహ్రూ, ప్రొ.శ్రీరాములు, ప్రొ.మల్లేశం, ప్రొ.మంగు నాయక్, ప్రొ.శ్రీనివాసులుతో పాల్గొన్నారు.



జ్యోతివెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సినిమా డైరెక్టర్ శేఖర్ కమ్ముల, సీఈసీ డైరెక్టర్ జగత్ భూషన్ నడ్డా, విసి ప్రొ.రవీందర్ యాదవ్

## పేదల పాలిట వరం సిఎం రిలీఫ్ ఫండ్

**-జడ్పిచైర్‌పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి**



చెక్కును అందజేస్తున్న జడ్పిచైర్‌పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి

**దారుర్ ఏప్రిల్27,ప్రభాతవార్త :**
ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు.గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ధారుర్ మండలం దోర్నాల గ్రామానికి చెందిన జుబేదాబేగంకు 30వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్ వండ్ల నందు ,నర్సాపూర్ వార్డు సభ్యులు ప్రకాష్‌తో కలిసి ఆమె అందజశారు.ఈ సందర్భంగా జడ్పిచైర్‌పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..పేద మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సిఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు.ఆర్థిక స్థోమత లేని ఎంతో మంది పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోపడుతుందని తెలిపారు.

## రూపురేఖలు మారనున్న నందిగామ హైస్కూల్

**-ప్రధానమంత్రి స్కూల్స్ పర్ రైసింగ్ ఇండియా పథకం వర్తింపు**
**-హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు**



పిఎంఎస్ఆర్ఐ పథకానికి ఎంపికైన నందిగామ హైస్కూల్

**నందిగామ ఏప్రిల్27,ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రూపురేఖలు త్వరలో మారనున్నాయి. ప్రతిష్టాత్మకమైన ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా పథకానికి ఎంపిక కావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసే పాఠశాలలో అధునాతన మౌలిక సదుపాయాలను కల్పించే మార్గం పిఎంఎస్ఆర్ఐ పథకం ద్వారా సుగగమైయింది.ఈ పథకం వర్తింపుతో ఏడాదికి రూ.40లక్షలు విడుదలవుతాయి.ఈ పథకం క్రింద పాఠశాలలో సోలార్ ప్యానల్, ఎల్ఈడి లైట్లు,ప్లాస్టిక్ రహిత వ్యర్ధ పదార్థల నిర్వహణ,నీటి సంరక్షణ,పోషకాహార తోటల పెంపకం,పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాలు చేపడుతారు.పాఠశాలకు మహర్దశ రానున్నందన సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి,జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,చంద్రాపాల్ రెడ్డి, దేపల్లే కుమారస్వామి గౌడ్,విద్యాకమిటీ చైర్మన్ రాములు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.పాఠశాల ప్రగతి కోసం శ్రమించిన హెచ్ఎం ఏవి దినేష్,ఉపాధ్యాయులను సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి,జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్‌లు, అభినందించారు.

## గుడి నిర్మాణానికి కెఎస్ఆర్ విరాళం



**చౌడపూర్ ఏప్రిల్27,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్,మరియమ్మ దేవాలయాల నిర్మాణం కోసం బిజెపి నాయకులు ,కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి తన వంతుగా యాభైవేల రూపాయలను ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందించారు.ఆయన మాట్లాడుతూ...కెఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని,ఆలయ నిర్మాణాలను తనవంతుగా సహాయాన్ని అందిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాందాస్ నాయక్,బిజెపి మండల అధ్యక్షుడు బందెయ్య,సర్పంచ్ వెంకట్ ,జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,జెఎసి గంగ్య నాయక్,మాజీ డిలర్ వెంకట్,కిషన్ నాయక్,నిల్వ నాయక్,పులి రాములు,జే.వెంకట్,లాలు నాయక్,బుడ్డ గుండ్యా నాయక్,రామల్,కారోబార్ రాంచందర్,కిష్టంపల్లి మాసయ్య,గ్రామ యువకులు, సంతోష్, పాండు,అనిల్,వెంకట్,గాంధీ,గ్రామస్థులు పాల్గొన్నారు.

## మజ్జిగ, అంబలి కేంద్రం ప్రారంభం

**కొత్తూర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :**
వేసవి వేడిని తట్టుకోవడానికి మజ్జిగ, అంబలి చాలా అవసరమని మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్ యాదవ్ తెలిపారు. కొత్తూర్ పురపాలకలో ఎస్‌బిఐ బ్యాంకు ముందు సామాజిక సాహిత్య ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ, అంబలి కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవీందర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... వేసవి ఎండల విపరీతంగా వేస్తున్న తరుణంలో ప్రజలు వేసవి వేడిని తట్టుకోవడానికి సామాజికి సాహిత్య ట్రస్ట్ వారు ప్రజల కోసం మజ్జిగ, అంబలి కేంద్రాన్ని ప్రారంభించడం గొప్ప నిర్ణయమన్నారు. మజ్జిగ, అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేసిన ట్రస్ట్ వారికి చైర్‌పర్సన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొత్తూర్‌లో నిత్యం చుట్టుపక్కల గ్రామాల నుండి అనేకమంది తమ అవసరాల నిమిత్తం వస్తూ ఉంటారని,వారికి ఎండ వేడికి సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటివారికి ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ట్రస్ట్ సభ్యులు బాతుక లావణ్య దేవేందర్‌యాదవ్, డోలి రవీందర్‌లను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కె.శంకర్, కృష్ణ, లిజ, బెన్షి, మార్క్, బీషన్ తదితరులు ఉన్నారు.



మజ్జిగ, అంబలి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్

# అందరం పోలీస్ కుటుంబమే

**-హోంగార్డు అధికారులతో దర్బార్ కార్యక్రమం**
**-పాల్గొన్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి**



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
హోం గార్డ్ అధికారి నుండి జిల్లా ఎస్పీ వరకు అందరం ఒక్కటే అందరం పోలీస్ కుటుంబంలో భాగమే అని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి గురువారం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి హోం గార్డ్ అధికారులతో దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా ఎస్పీ కోటిరెడ్డి హాజరై మాట్లాడుతూ....హోం గార్డ్ అధికారి నుండి జిల్లా ఎస్పీ వరకు అందరం పోలీస్ కుటుంబంలో భాగమేని హోం గార్డ్ అధికారులు పోలీస్ అధికారులతో సమానంగా విధులు నిర్వహిస్తారని ఏ సమస్యలు ఉన్న అధికారులను సంప్రదించాలని ,సమస్యలు పరిష్కారం కాకపోతే నేరుగా తాననే కలిసి తమ సమస్యలు తెల్పలని,సక్రమంగా విధులు నిర్వహించే అధికారులకు ఎల్లప్పుడూ వెన్నంటే ఉంటాని మనం చేసే ఉద్యోగం చిన్న పెద్ద అనే తేడా ఉండదని మనం చేసే పనే మనకు గుర్తింపు అని అందుకే తాము పని చేసే దగ్గర తమ యొక్క నైపుణ్యాన్ని ప్రతిభను చూపి గుర్తింపు పొందాలని,కష్టపడి పని చేసే వారికి అధికారులు,ప్రజలు అందరూ గుర్తిస్తారని హోంగార్డ్ అధికారులకు ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకొని వాటిపై వెంటనే స్పందించాలని అధికారులకు తెలిపారు.హోంగార్డు అధికారులు నీట్ ఉనిఫాంతో సక్రమంగా క్రమశిక్షణతో విధులలో పాల్గొనాలని,అధికారులు ఆత్మ గౌవరం,ఆత్మ విశ్వాసంతో ప్రశాంతమైన వాతావరణంలో విధులు నిర్వహించాలని,ప్రతి ఒక్కరు జిల్లా పోలీస్ శాఖకు మంచిపేరు తెచ్చే విధంగా పనిచేయాలని మహిళా హోం గార్డ్ అధికారులు తాము విధులు నిర్వహించే ప్రాంతాలలో ఏమన్నా ఇబ్బందులు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు.మరియు హోం గార్డ్ అధికారులు తమతో పాటు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్య పట్ల జాగ్రత్త ఉండాలని మన ఆరోగ్యమే మహాభాగ్యం అని మంచిగా విధులు నిర్వహించే హోం గార్డ్ అధికారులకు గుర్తించి రివార్డ్‌లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.జిల్లా ఎస్పీ హోంగార్డ్ అధికారులు తెలిపిన సమస్యల పైనా సానుకూలంగా స్పందించి వెంటనే వాటిని పూర్తి చేస్తామని తెలిపారు.అనంతరం హోంగార్డు అధికారులు మాట్లాడుతూ...హోంగార్డు దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేసి తమతో నేరుగా మాట్లాడే అవకాశం కల్పించి తమ సమస్యలను ఓపికగా విని పరిష్కరం చేస్తారని హామీ ఇచ్చిన జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా జిల్లా హోం గార్డ్ ప్రెసిడెంట్ సుధాకర్,జిల్లా ఎస్పిని శాలువాతో సత్కరించి పూలబోకే అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మురళీధర్,ఏఓ వందన,డిఎస్‌బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ,కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ రంగారెడ్డి,ఐటిసిటి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు,ఆర్ఐలు సూరపు నాయుడు,రత్నంలు,ఆర్ఎస్ఐలు సిబ్బంది,హోంగార్డు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



గురువారం సాయంత్రం నిజాం కళాశాల 136వ వార్షిక దినోత్సవేకల్లో జ్యోతి ప్రజ్వలనం చేస్తున్న హైదరాబాద్ యూనివర్సిటి విసి ప్రొఫెసర్ బి.జగదీశ్వర్ రావు. చిత్రంలో ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి, ప్రొఫెసర్ డి.రవీందర్, ప్రొఫెసర్ బి.భీమా, డా.జి.ఉపేందర్‌రెడ్డి, డా.పరిమిలికులకర్ణి తదితరులు ఉన్నారు.

## యాదవ్‌నగర్ కాలనీ అభివృద్ధికి తనవంతు కృషి



జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డిని కలిసిన యాదవ్‌నగర్ కాలనీవాసులు

**షాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :**
షాబాద్ మండల కేంద్రంలోని యాదవ్‌నగర్ కాలనీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలోని యాదవ్‌నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు ఆయనను కలిశారు. మెయిన్ రోడ్డు నుంచి కాలనీ వరకు సీసీ రోడ్డు తదితర సమస్యలను ఆయనకు వినవించారు. జడ్పీటీసీ సానుకూలంగా స్పందించి జడ్పీ చైర్మెన్ అనితారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్యల సహకారంతో వెంటనే పనులు ప్రారంభిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్‌యాదవ్, కాలనీవాసులు శ్రీనివాస్, వేణు, రమేష్, నర్సింలు, శివ తదితరులు ఉన్నారు.

# మక్తాలో వంతెన రోడ్డు మూసివేశారని ఫిర్యాదు



మక్తాలో కాలువపై వంతెన రోడ్డును మూసివేసిన దృశ్యం

**-కాలువ మీదుగా దారి లేక రైతుల ఇబ్బందులు**

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ మక్తాలో చేస్తున్న హెచ్ఎండిఏ లేఔట్ నిబంధనలు పాటించకుండా పనులు చేస్తున్నారని పలువురు వార్డుసభ్యులు, నాయకులు గ్రామ కార ్యదర్శి గౌతమికి ఫిర్యాదు చేశారు. కొన్ని దశాబ్దాల కాలం నాటి నుంచి రైతులకు సౌకర్యంగా కాలువ మీద వంతెన (కప్పు) దారిని మూసి వేయడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సర్వేనంబర్ 879/పార్ట్‌లో హెచ్ఎండిఏ లేఔట్ చేస్తున్నారని నిర్వహకులు నిబంధనలు ఉల్లఘించి పనులు చేపడుతున్నారని వారు పేర్కొన్నారు. వెంచ్‌కు అవసరమైన అప్రోచ్ రోడ్డు లేకున్నా మక్తాలోని కౌసల్య వెంచర్ లింకు రోడ్డును చూపించి లేఔట్ అనుమతి తీసుకున్నారని తెలిపారు. లేఔట్ పక్కన ఉన్న నారాయణరావు చానల్ మూసీ కాలువకు నిర్ణిత 27 అడుగుల సెట్ బ్యాక్ లేకుండా బఫర్ చూపించి పార్కులాగా చేశారని, కాలువపై ఉన్న వంతెన రోడ్డును మూసి వేస్తుండటంతో రైతులకు ఇబ్బంది కల్గుతుందని పేర్కొన్నారు. హెచ్ఎండిఏ, ఇరిగేషన్ అధికారులు భూములు, కాలువలు పరిశీలించకుండా ఎన్ఓసీలు, అనుమతులు జారీ చేయడం సరికాదన్నారు. గేటెడ్ కమ్యూనిటీ కాకున్నా వెంచర్ చట్టూ గోడ నిర్మాణం చేసి గేటు ఏర్పాటు చేశారని సాంకేతిక ఆమోదం తెలుపకుండా నిలిపివేయాలని ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, వార్డుసభ్యులు రడమల్ల బోజిరెడ్డి, మంద స్వామిదాస్, మంచాల సుధాకర్, నాయకులు బండ్లగూడెం నాగేశ్‌గౌడ్, పులకంటి రాజశేఖర్‌రెడ్డి,

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
కఠోరమైన దీక్షకు,పట్టుదలకు నిదర్శనం భగిరథ మహర్షి అని రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శ్రీశ్రీశ్రీ భగిరథ మహర్షి జయంతి ఉత్సవాలను వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు సగర సంఘం నాయకులు,వివిధ ప్రజా సంఘాల నాయకులతో కలిసి బిసి కమిషన్ సభ్యులు మహర్షి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన భావించి,పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ.....మహర్షి భగీరథ పట్టుదలకు నిదర్శనమని,గంగను భువికి తీసుకురావడానికి దీక్ష చేసి సాదించిన మహాపురుషుడని అన్నారు.శ్రమించి సాధిస్తే భగిరథ ప్రయత్నమని అంటూ ఉంటామని దానికి నిదర్శనమే తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు స్వచ్ఛమైన నిరందించే పథకానికి మిషన్ భగిరథ నామకరణం చేయడం జరిగిందని తెలిపారు.జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ...సాంకేతిక పరిజ్ఞానం లేని సమయాల్లో చారిత్రక కట్టడాల్లో సగరులు ముఖ్యపాత్ర పోషించారన్నారు.సగరులకు కార్పొరేషన్ ద్వారా రుణాలను అందించి ఆర్థికంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అయన అన్నారు. మహర్షి జయంతి ఉత్సవాల్లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఉపేందర్,జిల్లా సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి రవి,కార్యదర్శి కృష్ణయ్య,మహాత్మ పూలే, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్,సంగీతపు రాజలింగం,జిల్లా అధ్యక్షుడు జగదీష్,జిల్లా మేధావుల ఫోరం అధ్యక్షుడు దేవదాస్,ఎంపిపి చంద్రకళ,సగర సంఘం నాయకులు శ్రీనివాస్, రామచంద్రయ్య,మల్లేష్,అనంత రామస్వామి,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లులో విలేకరులతో మాట్లాడుతున్న యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్

## కాంగ్రెస్‌పై సెటైర్లు వేస్తే గుణపాఠం తప్పదు

**ఆమనగల్లు, ఏప్రిల్26, ప్రభాతవార్త:**
కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ కాంగ్రెస్ పార్టీని చిన్నచూపుగా మాట్లాడడం సబబు కాదని ఆమనగల్లు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అండేకర్ రాజశేఖర్ అన్నారు. సుధీర్ఘ చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో కొలువై ఉందని, వచ్చే ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి తమ సత్తా చాటి విమర్శకుల నోళ్ళు మూయిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ మినీ ప్లీనరీలో కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ ఎక్కడుంది అని అనడాన్ని యువజన కాంగ్రెస్ తీవ్రంగా తప్పుబట్టింది. దీనికి ఖండనగా గురువారం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ విలేకరులతో బిఆర్ఎస్‌పార్టీపై విమర్శలు గుప్పించారు. సొంతపార్టీలో ఉన్న అసమ్మతిని సరి చేయలేని ఎమ్మెల్యే గుర్కా ఇతర పార్టీల బలాబాలాలను బేరీజు వేయడం సరికాదన్నారు. గ్రామగ్రామాన కాంగ్రెస్‌పార్టీని ఆదరించే ప్రజానీకం ఉన్నందునే కల్వకుర్తిలో రికార్డు స్థాయిలో విజయాలు సాధించిందన్న విషయాన్ని ఎమ్మెల్యే గుర్తెరుగాలని సూచించారు. నియోజకవర్గానికి మీరిచ్చిన హామీలు నేటికి నెరవేర్చని మీకు వచ్చే ఎన్నికలలో ప్రజలే గుణపాఠం చెబుతారని, కల్వకుర్తిలో కాంగ్రెస్ సత్తా చూపుతామని రాజశేఖర్ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, జహంగీర్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు ఫరీద్, కార్తిక్, జంగయ్య తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ పేర్కొన్నారు. ఘట్‌కేసర్ బాలాజీనగర్‌లో గురువారం సిఎం ఆర్ఎఫ్ లబ్దిదారునికి ఆమె చెక్కు అందజేశారు. ఇడబ్ల్యుఎస్‌కాలనీకి చెందిన పవన్‌లాల్ ఇటీవల అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా ఆసుపత్రి వైద్యఖర్చులు అధికం కావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి ధరఖాస్తు చేసుకున్నారు. మంత్రి మల్లారెడ్డి ద్వారా సీఎం ఆర్ఎఫ్ నుంచి రూ.27,500లు మంజూరు కావడంతో చైర్‌పర్సన్ పావని యాదవ్ చేతుల మీదుగా లబ్దిదారుడు పవన్‌లాల్‌కు అందజేశారు.




మెహిదీపట్నంలో పేద పిల్లలకు దుస్తులు పంపిణీ చేస్తున్న నిజాం మనమరాలు ప్రిన్సెస్ జైనబ్ ముఖరంజా

## బెల్ట్ షాపులు మూసివేయాలని ఏకగ్రీవ తీర్మానం



**మేడ్చల్ ఏప్రిల్27,ప్రభాతవార్త :** మేడ్చల్ మండల పరిధిలోని నూతన్ కల్ గ్రామపంచాయతీలో గురువారం సర్పంచ్ చిన్నోళ్ల కవిత జీవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహించవద్దని సభ్యుల సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంగల ప్రభాకర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ సద్ది సురేష్ కుమార్ రెడ్డి,ఎస్ఎంసి చైర్మన్ దొంగల వెంకట్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి శరత్ వార్డు మెంబర్స్ శివానీ నరసింగరావు,రమాదేవి ,సద్ది వినోద్ యాదిరెడ్డి, చొన్నోల మంజుల ప్రేమ్ సాగర్,దొంగల మమతా మహేందర్ రెడినడ,యునిస్ పాషా,కనగల పద్మారావు,బిల్ కలెక్టర్ ప్రవీణ్,వివిధ శాఖల అధికారులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## మే డేను విజయవంతం చేయాలి



మే డే పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

**మేడ్చల్ ఏప్రిల్ 27,ప్రభాతవార్త :**
మే డేను విజయవంతం చేయాలని కోరుతూ మేడ్చల్ బిఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బిఆర్‌టీయూ అధ్యక్షుడు ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారం మే డే పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ...బిఆర్‌టీయూ ఎల్లప్పుడు కార్మికులకు అందుబాటులో ఉంటుందన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుండి సిఎం కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రజలకే కాకుండా కార్మికులకు కూడా బంగారు భవిష్యత్తు వచ్చిందన్నారు.కార్మికుల పక్షాన ఎప్పటికప్పుడు ముందుండి నిలబడి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తున్న కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి,మల్కాజ్‌గిరి పార్లమెంట్ టిఆర్ఎస్ ఇంచార్జీ మర్రీ రాజశేఖర్ రెడ్డి కార్మికులకు ఎప్పటికి రుణపడి ఉంటారని ఆయన తెలిపారు. కార్మికులందరూ పాల్గొని మే డేను విజయవంతంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బిఆర్‌టీయూ అధ్యక్షుడు పరమేష్ ముదిరాజ్,మేడ్చల్ పట్టణ స్టాండ్ కమిటీ అధ్యక్షుడు మహేష్ ముదిరాజ్, కార్మికులు కాలేష్,శంకర్, సంతేజ,సాయి,సర్వర్,రమేష్,రాజు,పాల్గొన్నారు

## అంబలి కేంద్రాల పరిశీలన

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 27,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాలను పాలమురు చారిటెబుల్ ట్రస్టు అధ్యక్షుడు పాలమురు విష్ణువర్ధన్‌రెడ్డి, బీజెపి మండల అధ్యక్షుడు బోయ కురుమయ్యలు పరిశీలించారు. గ్రామాల్లోని పేద ప్రజలకు పాలమురు చారిటెబుల్ ట్రస్టు ద్వార అంబలి కేంద్రాలను ఏర్పాటు చేసి పంపిణి చేస్తున్నట్లు నిర్వహాకులు తెలిపారు. మండలంలోని కాస్లాబాద్, ఎదిర, రావిర్యాల, చౌదరిగూడ, పెద్ద ఎల్కిచర్ల, గాలిగూడ, పద్మారం, లక్ష్మీదేవిపల్లి గ్రామాల్లో అంబలి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ

## ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం

**-మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్**



మాట్లాడుతున్న ప్రభుకుమార్

**పెద్దేముల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్ హెచ్చరించారు. పెద్దేముల్ మండలం తట్టెపల్లి చౌరాస్తలో మండల సాధన సమితి సభ్యులు చేపట్టిన రిలే నిరహర దీక్ష గురువారంతో 21వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రభుకుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతమైన తట్టెపల్లిని ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని అన్నారు. మండలానికి కావలసిన అన్ని అర్హతలున్న తట్టెపల్లిని మండల కేంద్రంగా ఎందుకు ప్రకటించడంలేదని ప్రశ్నించారు. 21 రోజులుగా రిలే నిరహర దీక్ష చేపడుతున్న ప్రభుత్వం ఇంతవరకు స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. తట్టెపల్లి ప్రాంతం చాల వెనుకబడిన ప్రాంతమని, తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు అలుపెరుగని పోరాటం చేస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో యంపిటిసి శంకర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్, బిఆర్ఎస్ నాయకులు మహబూబ్, దేవప్ప, రాము, నజీర్, మండల సాధన సమితి సభ్యులు బాబుమియా,ఖాసీంసాబ్, నర్సిములు, ముక్తార్, సాబెర్, పండరి తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ కమ్యూనిటీ భవనం కోసం ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న కొత్తపల్లి గ్రామ సర్పంచ్, నాయకులు

**యాచారం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**
మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో మైనార్టీ కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం గురువారం గ్రామ సర్పంచ్ హబీబుద్దీన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ చిక్కుడు గుండాలు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమం కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. నియోజవర్గంలో అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేరొ ్కన్నారు. యాచారం మండల కేంద్రంలో మైనార్టీలకు రెండు ఎకరాల స్మశాన వాటిక కోసం భూమిని కేటాయించినట్లు తెలిపారు. కొత్తపల్లి గ్రామంలో మైనార్టీ కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి

**-ఎంపిపి కొప్పు సుకన్య భాషా**

**యాచారం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**
వేసవి కాలంలో పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు విధిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిపి కొప్పు సుకన్య భాషా పేర్కొన్నారు. గురువారం ఆమె స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ మధ్యాహ్న సమయంలో విద్యార్థులు ఆరుబయట ఆడుకోవడానికి అనుమతించవద్దని, ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే ఆడుకోవడానికి అనుమతించాలన్నారు. ఇంట్లోని పెద్దలతో పిల్లలు ఎక్కువ సమయం గడిపేలా చూడాలన్నారు. వీలైనంత వర కు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంస్కృతి సంప్రదాయాలు నేర్పించాలన్నారు. సంప్రదాయ పనుల గురించి వారికి అర్థమయ్యే విధంగా వివరించాలన్నారు.

## దేశ ప్రజలను మోసం చేస్తున్న బిజెపి

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 27,(ప్రభాతవార్త):**
మాయ పాటలు చెప్పి బీజెపి ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో సిపిఐ ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సిపిఐ జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ బీజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత సామాన్యులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మోడికి హటావో దేష్‌కు బాచావో అనే నినాదంతో సిపిఐ ముందుకు సాగుతుందని అన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని విమర్శించడం తగదు : అరవింద్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అరవింద్‌రెడ్డి తదితరులు

**వనస్థలిపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని విమర్శించే నైతిక హక్కు మల్‌రెడ్డి రాంరెడ్డికి లేదని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి పేర్కొన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో ఎల్‌బినగర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై చేసి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బిఎన్‌రెడ్డినగర్‌లో ఆయన నివాసంలో బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి గురువారం విలేకరుల సమావేశంలో అరవింద్‌రెడ్డి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా సుధీర్‌రెడ్డి నియోజకవర్గంలో మార్నింగ్ వాక్ ద్వారా ప్రజలను కలుస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నారని, అవగాహన లేకుండా మాట్లాడడం రాంరెడ్డికి తగదన్నారు. ప్రజకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి సుధీర్‌రెడ్డి పార్టీ మారాడని, అందులో భాగంగా ఇళ్ల రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కారమైందన్నారు. 2014లో మల్‌రెడ్డి రాంరెడ్డికి ఇబ్రహీంపట్నం నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోతే ఇండిపెండెంట్‌గా పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడగొట్టడడం మర్చిపోయారని అని ఎద్దేవా చేసారు. ఎమ్మెల్యేగా సుధీర్‌రెడ్డి నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మల్‌రెడ్డి రాంరెడ్డి అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఎల్‌బినగర్ నియోజకవర్గాన్ని ఎవరు అభివృద్ధి చేసారో ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు మాధవరం నర్సింహ్మారావు, రమేష్‌నాయుడు, గంగం శివశంకర్, రసీద్, మునగాల రాఘవేందర్‌రావు, సువర్ణారెడ్డి, నిర్మలాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌బినగర్ నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ పదవుల నియామకాలు చెల్లవు

**వనస్థలిపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** ఎల్‌బినగర్ నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ పదవులకు సంబంధించి జారీ చేసిన నియామకాలు చెల్లవని ఎల్‌బినగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్రం శ్యామ్‌చరణ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్‌పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం ఏసే దిశగా యువజన కాంగ్రెస్ యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమాన్ని జనవరి 2023 నుండి చేపట్టిందని, యువజన కాంగ్రెస్‌కు సంబంధించి ఎటువంటి నియామకమైన ఈ కార్యక్రమంద్వారా కార్యకర్తల పనితనాన్నిబట్టి పదవులు నియమించాల్సి ందిగా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి సురభి ద్వివేది సమక్షంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానించడం జరిగిందన్నారు. నియోజకవర్గ పరిధిలోని బిఎన్‌రెడ్డినగర్‌డివిజన్, మన్సూరాబాద్‌డివిజన్‌లో బుధవారం ప్రకటించిన యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవులు, నియోజకవర్గ కార్యదర్శిపదవులు చెల్లవన్నారు. మల్‌రెడ్డి రాంరెడ్డిని, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు తప్పుదోవ పట్టించి నకిలీ నియామకపత్రాలను ఇవ్వడం జరిగిందని, ఇట్టి పనులకు పాల్పడిన నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరడమైందన్నారు.

## లక్ష్మీసాయిగార్డెన్‌లో ఎన్నారై జాబ్ మేళా

**మల్కాజిగిరి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** ఈనెల 29న మల్కాజిగిరి లక్ష్మీసాయి గార్డెన్‌లో నిర్వహించే ఎన్నారై జాబ్ మేళా కార్యక్రమాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు కోరారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వావలంబీ భారత్ అభియాన్, నారపరాజు సావిత్రి ఫౌండేషన్, బిఎస్ఎస్ఎఫ్, అన్నావజ్జుల చారిటబుల్ ట్రస్ట్, హైర్ ది బెస్ట్ బ్రెయిన్ సంస్థల సౌజన్యంతో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పదవ తరగతి పాస్ లేదా ఫెయిల్ అయినా వారితోపాటు ఇంటర్, డిగ్రీ, పీజీ, టెక్నికల్, ఇంజనీర్ వరకు చదువుకున్న వారికి ఐటి, నాన్ ఐటి, ఫార్మా, విద్యారంగం, తయారీ, హోటల్ మేనేజ్‌మెంట్ తదితర ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నామన్నారు. ఎంట్రీ ఫీజు లేదని, భోజన సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. పూర్తి వివరాలకు 8978405740 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని కోరారు

## చైతన్యపురిలో బిఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలు

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** బిఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చైతన్యపురి డివిజన్ మాజీకార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్బినగర్ బిఆర్‌ఎస్ పార్టీ ఇంఛార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ బిఆర్‌ఎస్ నాయకులతో కలసి ప్రభాత్‌నగర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, హనుమాన్‌నగర్‌కాలనీలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కల సాకారమైందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు డాక్టర్ బి.విజయరంగా, త్రివేది, పవన్, గట్టు శ్రీనివాస్, రమణరెడ్డి, విద్యాసాగర్‌రావు, కృష్ణమూర్తి, చిన్నయాదవ్, ప్రమోద్, శోభారాణి, సంగీత, అనిత, ప్రమీల, సరిత, వీరన్నయాదవ్, తిరుమల్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, ప్రభాకర్‌రావు, నరహరి, అంజయ్య, పూర్ణచందర్‌రావు, చందు, శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ యువజన విభాగం ఉపాధ్యక్షునిగా పర్వేజ్

**సరూర్‌నగర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గ బిఆర్‌ఎస్ యువజన విభాగం ఉపాధ్యక్షునిగా జల్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన మహ్మద్ పర్వేజ్ నియమితులయ్యారు. ఈ మేరకు పర్వేజ్‌ను నియమించిన మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా పర్వేజ్ తనకు యువజన విభాగంలో బాధ్యతలు అప్పగించినందుకు సబితా రెడ్డికి, సహకరించిన కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లెలగూడ పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి రూ.7.50 లక్షల విరాళం

**సరూర్‌నగర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడలో పునర్నిర్మాణానికి నోచుకుంటున్న పోచమ్మ ఆలయానికి గ్రామానికి చెందిన భక్తుడు మల్లెల నరేందర్‌రెడ్డి రూ.7.50 లక్షలను విరాళంగా అందజేశారు. జిల్లెలగూడ ప్రధానరోడ్డులో ఉన్న సుమారు ఐదు దశాబ్దాల నాటి ఆలయాన్ని భవ్యమైన అమ్మవారి దేవాలయంలో తీర్చిదిద్దడానికి గ్రామస్తులు కమిటీని ఏర్పాటు చేసి ఆలయ పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో ఆలయ పునర్నిర్మాణపనులకు తొలిదాతగా ముందుకు వచ్చిన నరేందర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి తన వంతుగా రూ.7.50 లక్షల విరాళం చెక్కును ఆలయ కమిటీ ఛైర్మన్ కొత్త మధుసూదన్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సాయినాధపురంలో వర్షానికి విరిగిన భారీ వృక్షం

**నేరెడ్‌మెట్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షం కారణంగా సాయినాధపురం వెంకటేశ్వర అలయానికి వెళ్ళే దారిలో భారీ వృక్షం విరిగి పోయింది. కాలనీవాసులు ఈరోడ్డునే ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అంతేకాకుండా విద్యుత్ వైర్లు సైతం ప్రమాదకర స్థితిలో ఉండడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధితఅధికారులు ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకోలేదని స్థానికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాదాచారులు, వాహనదారులు ఈ చెట్టు కారణంగా ఇబ్బందులను ఎదుర్కుంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే చెట్టును తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## నిరుపేదలకు అండగా ఉప్పల ఫౌండేషన్



పుస్తెమట్టెలు అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** నిరుపేద యువతీయువకులకు ఉప్పల ఫౌండేషన్ అండగా నిలిచి చేయుటకు అందిస్తుందని ఉప్పల ఫౌండేషన్ ఫౌండర్ ఛైర్మన్, రాష్ట్ర పర్యాటకశాఖ అభివృద్ధి మాజీ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నందిగామ మండలం అంతిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన వధువు అనిత పెళ్లికి అవసరమైన మంగళసూత్రం, మెట్టెలు, చీరె, గాజులను గురువారం ఉప్పల నివాసంలో శ్రీనివాస్‌గుప్తా అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల మాట్లాడుతూ ఆర్య వైశ్యులకు మాత్రమే కాకుండా అన్ని కులాలకు చెందిన నిరుపేద కుటుంబాల వారికి పుస్తె, మెట్టెలు సహాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వధువు తల్లి మల్లమ్మ, శేషు, రాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలలకు స్వర్ణామృత ప్రాసన క్రమం తప్పకుండా చేయాలి: శ్రీనివాసరావు



చిన్నారులకు స్వర్ణామృత ప్రాసన చేస్తున్న శ్రీనివాసరావు

**సరూర్‌నగర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** చిన్నారుల్లో రోగ నిరోధక శక్తిని పెంచడంతో పాటు బహు విధాల ప్రయోజనకారిగా ఉండే స్వర్ణామృతాన్ని క్రమం తప్పకుండా ఇవ్వాలని సామాజిక కార్యకర్త, సిల్వర్ డ్రాప్స్ విద్యా సంస్థల ఛైర్మన్ జె.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో మీర్‌పేట్ వికాసతరంగిణి ఆధ్వర్యంలో గురువారం జిల్లెలగూడలోని చారిత్రక వెంకటేశ్వరస్వామిఆలయంలో, సిల్వర్ డ్రాప్స్ పాఠశాలలో బాలబాలికలకు స్వర్ణామృత ప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక కార్పొరేటర్ బొక్క రాజేందర్‌రెడ్డి, ఆలయ ఇఒ శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి శ్రీనివాసరావు బాలలకు స్వర్ణామృత ప్రాసన చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ ఆయుర్వేదం ప్రపంచంలోనే చాలా విశిష్టమైనదని అన్నారు. అట్టి ఆయుర్వేద గ్రంథాల ఆధారంగా తయారు చేయబడ్డ స్వర్ణ ప్రాశన 16 సంవత్సరాల లోపు బాలల్లో రోగ నిరోధక శక్తిని పెంచడంతో పాటు జ్ఞాపకశక్తిని పెంపొందించడం , పలు విధాలుగా ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. వేల సంవత్సరాల క్రితం కశ్యప మహర్షి ద్వారా పిల్లల కోసం సూచించబడ్డ స్వర్ణ ప్రాశనను క్రమం తప్పకుండా బాలలకు వేయించాలని ఆయన కోరారు. అనంతరం సుమారు 300మందికి పైగా పిల్లలకు స్వర్ణామృత ప్రాశన జరిగింది. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి జోన్ బాధ్యురాలు అహల్య, సభ్యులు రూపవతి, ఉష, ప్రసన్న, మాలతి, సువర్ణ, రవీందర్‌రెడ్డి, రఘువీర్, ఉమ, రాధికలతో పాటు వేముల రాజేశ్వర్‌రావు, ఆలయ పూజారి డింగరి రామాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ డిపాజిట్ గల్లంతు : మల్‌రెడ్డి రామ్‌రెడ్డి



ప్రజలనుండి సమస్యలు తెలుసుకుంటున్న మల్‌రెడ్డి రాంరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** వచ్చే సార్వత్రిక ఎన్నికలలో బిఆర్‌ఎస్ పార్టీ డిపాజిట్ గల్లంతు కానుందని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు కుట్ల నర్సింహ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాత్ సే హాత్ జోడోయాత్ర గురువారం వనస్థలిపురం సుష్మా థియేటర్ దగ్గర నుంచి ప్రారంభమైంది. ఈ యాత్రలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ఏవైనా ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండా నే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎల్బీనగర్ నియోజకవర్గంలో బలమైన క్యాడర్ ఉంది అని ఆయన అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పైన నియోజకవర్గంలో తీవ్ర అసంతృప్తి ఉందని వచ్చే ఎన్నికలలో ఆయనకు డిపాజిట్ కూడా రాదని చెప్పారు. సోషల్ మీడియాలో తప్ప ఎక్కడ కనిపించని ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో తాను భాగస్వామినని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం సిగ్గుచేటని విమర్శించారు. నియోజకవర్గంలో ఎటు చూసినా గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి తప్ప వీరు చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఇంకొద్ది రోజుల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టనుందని అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను అమలుపరుస్తామని అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఏకాలనీకి వెళ్లిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సదాశివుడు, శ్రీపాల్ రెడ్డి, శ్రీనివాసరావు, సుజాత, వినయ్ పటేల్, వెంకట్ రెడ్డి, బాల్రెడ్డి, వేణు యాదవ్, సురేందర్ రెడ్డి, గౌరవం మంజుల రెడ్డి, సంగీత, యాదమ్మ, అరుణ్, నారాయణ, కిరణ్, శరత్, మక్సుద్ భాయ్, శ్రీకాంత్, సాయి, జలంధర్ రెడ్డి, రవీందర్, మధు, రాము, యాదగిరి, జయపాల్ రెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ లో నిర్వహించిన ప్లినరి కార్యక్రమంలో పాల్గొన్న ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన దృశ్యం.(ఎల్.బి.నగర్, ప్రభాతవార్త)

## చినుకు పడితే కునుకు కరువు

### వర్షాకాలంలో మళ్లీ తిప్పలు తప్పదా?

### చిన్నపాటి వర్షాలకే కాలనీలో అతలకుతలం



చెరువును తలపిస్తున్న రోడ్డు

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** వర్షం పడుతుందంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మండుతున్న వేసవి ఎండలలో ఇటీవల కాలంలో వడగళ్లవాన పడి పెద్దఎత్తున కాలనీలలో వర్షపునీరు చేరుతున్నాయి. దీంతో కాలనీలో రోడ్లు ముంపునకు గురవుతున్నాయి. మరో రెండు నెలలు దాటితే వర్షాకాలం వస్తే వర్షాల కారణంగా ఎలాంటి పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని కాలనీ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నాగోలు డివిజన్ జైపూరికాలనీ చౌరస్తాలో బుధవారం రాత్రి కురిసిన కొద్దిపాటి వర్షానికి మోకాళ్ళలోతు వర్షం నీరుచేరి చౌరస్తా పూర్తిగా జలమయమైంది. దీంతో ఆ రోడ్డు గుండా ప్రయాణించే కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. చిన్నపాటి వర్షానికే ఇంత ఇబ్బంది అయితే రాబోయే వర్షాకాలంలో తమ పరిస్థితి ఎలా ఉంటుందో అని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. మల్లన్నగుట్ట వెళ్లేలారీలు సుమారు 60,70 టన్నుల బరువు ఉంటుంది. అక్కడ టైల్స్ దుకాణాలు చాలా ఉన్నాయని, వాటివల్ల తమ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఈ విషయం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దృష్టికి కూడా తీసుకువెళ్ళామని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్యామల యాదగిరివంశరాజ్ తెలిపారు. లారీల వల్లే ఇక్కడ వర్షం నీరు నిలవడం జరుగుతుందని డిఎఫ్‌ఆర్ సంబంధించిన సిబ్బంది కూడా ఇక్కడ నుంచే రాకపోకలు సాగిస్తారని ఆయన తెలిపారు. కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిలో పెట్టుకొని ఆయా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గడ్డం నందుకు దళిత రత్న అవార్డు

**సైదాబాద్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** మాదిగ హక్కుల పరిరక్షణ సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు గడ్డం నందు మాదిగకు దళిత రత్న అవార్డును ప్రధానం చేసారు. డాక్టర్ బాబూ జగ్జీవన్‌రాం జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కమిటీ వర్కింగ్ ఛైర్మన్లు మేడి పాపయ్య మాదిగ, జంగం శ్రీనివాస్‌లు దళిత రత్న అవార్డును గడ్డంనందుకు అందజేశారు. దళితరత్న అవార్డును అందుకున్న నందు మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే బలాలను కలువగా, ఎమ్మెల్యే బలాల శాలువాతో ఆయనను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా నందు మాట్లాడుతూ దళితులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షుడు మైన ఉపేందర్ మాదిగ, పగిళ్ల శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్‌సింగ్‌రాగూర్, శ్రీరాంరమేష్, మధు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే బలాల



అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** వేగవంతంగా అభివృద్ధి పనులు చేపట్టాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. అధికారులతో కలిసి ఎమ్మెల్యే బలాల సమీక్షా సమావేశాన్ని నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అధికారులకు సూచించారు. కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడడం జరిగిందన్నారు. త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడడానికి ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఇ రాధిక, డిఇ ప్రదీప్‌కుమార్, ఎఇలు మల్లికార్జున్, వెంకన్న, నాయకులు సైపుద్దీన్ షఫీ, అబ్రార్, అలీం తదితరులు పాల్గొన్నారు.

## లార్డ్స్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**సరూర్‌నగర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ లార్డ్స్ హై స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సైకాలిజిస్టు శేషు లార్డ్స్ విద్యా సంస్థల ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి విద్యా సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులందరికీ పట్టాలను అందజేసి పైతరగతులకు వెళ్తున్నందుకు అభినందించారు. అనంతరం ఆయన విద్యార్థులు, తల్లిదండ్రులనుద్దేశించి ప్రసంగించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు మానసిక వికాసం విషయంలో, తల్లిదండ్రులకు పిల్లల పెంపకం విషయంలో దిశా నిర్దేశనం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, ప్రిన్సిపాల్ సతీష్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వికలాంగుల సంక్షేమానికి కృషి : కమిషనర్



బధిర విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేస్తున్న కమిషనర్ శైలజ

**మలక్‌పేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** వికలాంగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని వికలాంగుల సంక్షేమ శాఖ కమిషనర్ శైలజ పేర్కొన్నారు. మలక్‌పేటలోని బధిరుల ఆశ్రమ పాఠశాలలో వికలాంగుల నెట్‌వర్క్ ఎన్‌పిడిఒ ఆధ్వర్యంలో శ్రీశ్రీ హోలిస్టిక్ హాస్పిటల్, నెక్స్ మోటా సహకారంతో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై 10 మంది వినికిడి లోపం గల విద్యార్థులకు ఇ సైన్ సైగల భాష పాఠ్యాంశాలతో కూడిన టాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమంకోసం తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ముందంజలో ఉందన్నారు. నూతన విద్యా విధానంలో ప్రత్యేక హక్కులు, విలీనవిద్య, అవకాశాలపై పరిశోధన చేయాలన్నారు. ప్రత్యేక అవసరాలు కల బాలలకు విద్యను అందించడంలో ప్రభుత్వం తరపున ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, హక్కుల పరిరక్షణకు రాష్ట్ర కమిషనర్‌కు సహాయం తీసుకోవాలని పేర్కొన్నారు. వికలాంగుల నెట్‌వర్క్ ఎన్‌పిడిఒ అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ వికలాంగుల విలీన విద్య, నూతన విద్యా విధానం అములపై జాతీయ స్థాయిలో పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బధిరుల పాఠశాల అధ్యక్షురాలు జానకి, ప్రిన్సిపల్ బాలకృష్ణరెడ్డి, రాజు, శ్రీనివాస్, శ్రీకాంత్, హేమంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి దేవాలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తి శ్రద్ధలతో స్వామి వారికి చక్రస్నానం



చక్రస్నానం నిర్వహిస్తున్న పండితులు

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీలోని శ్రీఅష్టలక్ష్మి దేవాలయంలో 29వ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం చక్రస్నానం కార్యక్రమాన్ని వేదపండితులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అదేవిధంగా అష్టోత్తర శతకలశాభిషేకం కార్యక్రమంలో భాగంగా 108వెండి కలశాలతో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అలంకరణ, రాజభోగ నివేదన, కుంభ ప్రోక్షణ తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు వేదబ్రాహ్మణుల మంత్రోచ్ఛరణ మధ్య జరిగాయి. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ ఫౌండర్ ఛైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్‌గుప్తా, ఛైర్మన్ సోమ సురేష్, కార్యదర్శి గంప జగన్, కోశాధికారి అయిత అంజయ్యగుప్తా, బ్రహ్మోత్సవ కమిటీ కన్వీనర్ గౌరిశెట్టి అరుణ్, ధర్మాధికారి జయశంకర్ బాలగోపాల్, కమిటీ సభ్యులు చిలుకా ఉపేందర్‌రెడ్డి, బొగ్గరపు రవీందర్, తమ్మన శ్రీధర్, గండి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**భాస్కర్‌రెడ్డి ప్రత్యేక పూజలు...** ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీలోని అష్టలక్ష్మీ దేవాలయం సప్తవింశతి 27వ బ్రహ్మోత్సవాల వేడుకలలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా దేవాలయం కమిటీ సభ్యులు భాస్కర్‌రెడ్డిని ఉత్సవాల కన్వీనర్ గౌరిశెట్టి అరుణ్‌కుమార్, కోశాధికారి అయిత అంజయ్యగుప్తా, దామోదర్‌గుప్తా, మాలే శ్రీనివాస్ తదితరులు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంటెస్ట్ కార్పొరేటర్ అభ్యర్థి పున్న నిర్మలగణేష్‌నేత, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్‌రావ్, నల్లెంకి ధనరాజ్‌గౌడ్, పెద్దవూర సైదులు, ఎన్ఎస్‌యుఐ శివ, కృష్ణారెడ్డి, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తికేయనగర్‌లో బ్రిడ్జి నిర్మాణం పనులు



పనులను ప్రారంబిస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్

**నాచారం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** నాచారం డివిజన్ పరిధిలోని కార్తికేయ నగర్‌లో ప్రధానరోడ్డులో బ్రిడ్జి నిర్మాణ పనులు గురువారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ ప్రారంభించారు. బ్రిడ్జి మెట్లు చిన్నవిగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో కార్పొరేటర్ స్పందించి పాత బ్రిడ్జి స్థానంలో 10 మీటర్ల విశాలమైన నూతన బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంబించారు. పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఈ రూప, ఏఈ. లింగారావు, వర్క్ఇన్స్‌పెక్టర్ విజయ్‌కుమార్, కార్తికేయ నగర్ వెల్ఫేర్ అసోషియేషన్ సెక్రటరీ చంద్రశేఖర్, బి. రమేష్, వేణు, భద్రన్న, శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మేకల ముత్యం రెడ్డి, సాయిజన్ శేఖర్, కట్టబుచ్చన్న గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించేందుకు కృషి : చింతల

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** డివిజన్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేందర్‌యాదవ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని గ్రీన్‌ఫీల్డ్‌కాలనీ, సాయిరాంనగర్‌కాలనీ, శ్రీనివాసహిల్స్‌కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో గురువారం కార్పొరేటర్ సమావేశం నిర్వహించి స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో పెండింగ్‌లో ఉన్న సిసిరోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్‌లైట్స్, వాటర్‌సమస్యలను, దోమల బెడద తదితర సమస్యలను వెంటనే పరిష్కారమయ్యే విధంగా అధికారులపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో అదికారులు చంద్రశేఖర్‌రెడ్డి, అర్చన, సంఘం ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి : భాగ్యలక్ష్మి



కాలనీవాసులతో సమావేశాన్ని నిర్వహిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి తదితరులు

**మలక్‌పేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** డివిజన్‌లోని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్‌లోని ఎస్‌బిఐ ఆఫీసర్స్ కాలనీలో వెంకటేశ్వర స్వామిదేవాలయం కమ్యూనిటీ హాల్‌లో అసోసియేషన్ సభ్యులతో కార్పొరేటర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఇంట్రాక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయంలో వాటర్ లోప్రెషర్, పార్క్ వద్ద రాత్రివేళల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని వాటిపై నిఘా ఉంచాలని, చెట్ల కొమ్మల ట్రిమ్మింగ్, పార్కులో ఫౌంటేన్, కొత్త బెంచీలు, టైల్స్, వాచ్‌మెన్ రూం నిర్మించాలని, ఆలయంలో కమ్యూనిటీ హ్రాల్ నిర్మాణం, తదితర అంశాలపై అధికారులతో ఆమె చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వెంటనే ఆమె స్పందించి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి బన్సీలాల్‌కుమార్, షకీల్, ఎస్ఐ జయంత్, గున్నప్ప, సిబ్బంది రమేష్, సుభాష్, గణేష్, ముజీబ్, ఎఇ రాజు, వాలియా, లలిత్, రమేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్ విద్యార్థి గిరీశంకు డాక్టరేట్

**తుర్కయాంజాల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్రూర్ విద్యార్థికి ఓయూ డాక్టరేట్ తెళ్జిరి గిరీశం జాతీయ అర్హత పరీక్షలో అర్హతసాధించే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జిఆర్‌ఎఫ్‌ఎస్‌అర్‌యఫ్ ఫెలోషిఫ్‌ను యుజిసిద్వారా ఆర్థిక సహకారం పొంది ఉస్మానియాలో తప్పటగుళ్ళు యాదవ సాహిత్యం సమగ్ర పరిశీలన అనే అంశంపైన ఆచార్యులు, మార్గదర్శకులు డాక్టర్ ఎన్‌ఆర్.వెంకటేశం పర్యవేక్షణలో పరిశోధన సిద్ధాంత గ్రంథాన్ని రూపొందించారు. ఈ పరిశోధనకు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు చింతకింది కాసిం సార్ పాఠ్య ప్రణాళిక సంఘం అధ్యక్షులు సాగి కమలాకర్‌శర్మ పూర్వ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సూర్య ధనంజయ ఆచార్య వారి జా రాణి, ఆచార్య ఏలే విజయలక్ష్మి, డాక్టర్ ఎస్ రఘుల సలహాలు సూచనలతో పరిశోధనను పూర్తి చేసారు. ఈ పరిశోధనకు ఉస్మానియా విశ్వవిద్యాలయం గిరీశంకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ప్రకటించారు.